# తేలు కుట్టిన దొంగలు

## యస్. కాశీవిశ్వనాధం

"చుక్కమ్మ కోరుకోవాలేగాని చుక్కల్లోని చందమామనైనా తెచ్చి ఆమె కొప్పులో ముడవగలడు రాజయ్య"

"చుక్కమ్మకి సంతోషం కలుగుతాదంటే సింహంనోట్లో బుర్రదూర్చగలడు రాజయ్య"

రాజయ్యకి చుక్కమ్మ మీదున్నంత మక్కువ బహుశా ముంతాజ్ మీద షాజహాన్‌కి గూడా వుండదేమో!" అని ఆ గ్రామంలో కొంతమంది చరిత్ర చదువుకున్న వారి అనుమానం కానీ, చుక్కమ్మ దుకాణంలోని సారా కష్టమర్సుకా అనుమానం లేదు. చుక్కమ్మ అడిగితే తన గుండెను కోసి పింగాణీ ప్లేట్లో పెట్టి యిచ్చేస్తాడు రాజయ్య అని వారికో గట్టి నమ్మకం. బలానికి ఏనుగు, పౌరుషానికి పులి, మాయకి నక్క విశ్వాసానికి కుక్క [ఇవన్నీ చుక్కమ్మ అభిప్రాయాలే] అయిన రాజయ్య 'ఆసమయంలో' ఎందుకలా చేవచచ్చి వూరుకున్నాడో అక్కడున్న వారెవరికీ అర్థంకాలేదు.

ద్రౌపది కేశపాశాలు దుశ్శాసనుని వేళ్లల్లో చిక్కుకున్నప్పుడు ద్రౌపది కళ్లలో మెరిసిన ఎరుపులాంటి మెరుపు—రాజమ్మ కళ్లు కక్కిన ఎరుపు ముందు తలఒంచిన దారుణ సమయం ఏళ్లతరబడి జాగ్రత్తగా పెంచుకొచ్చిన చుక్కమ్మ పరువు టపీమని బద్దలై ముక్కలు చెక్కలైన భయంకర ఘడియలవి.

అసలేం జరిగిందంటే...

ఐకమత్యం కొరవడిన భారతీయుల్ని బ్రిటీష్‌వాడొచ్చి కాలికింద అణిచిపెటి ఏకచక్రాధిపత్యంగా దేశాన్నే ఏలినట్టు, ఆవూళ్లో వున్న చిల్లర మల్లర సారాదుకాణాల్ని ఒక్క కేకతో మూయించి కేవలం తన దుకాణాన్నే చక్రవర్తి దుకాణంగా ప్రకటించి సారా సామ్రాజ్యాన్ని చుక్కమ్మ ఏలుతున్న రోజుల్లో—ఆవిడ దుకాణం ఎదుట మరో సారా దుకాణం వెలిసింది. దాంతో తనకు ఎదురుచెప్పిన వ్యక్తిని 'డిక్టేటరు' చూసినట్టు 'డర్టీ'గా చూసింది. అంతేకాదు, కొత్తగా వెలిసిన దుకాణం మీద మకిరిపట్టిన తన మాజీ మొగుడు వెంకటేసు కన్పించేసరికి ఆమెకళ్లు నిప్పుల బంతుల్లా మెరిసాయి. అతను మెలివేస్తున్న మీసాలు తన గుండెను కోయడానికి నూరిన కత్తుల్లా కనిపించేసరికి చుక్కమ్మ కోపం చుక్కలనంటింది. అతని పక్కనున్న రెండోభార్య రోశమ్మని చూడగానే రోషము, ఉక్రోషమూ వచ్చాయి. దాంతో చుక్కమ్మ నిప్పంటించిన తారాజువ్వలా లేచింది. విడిచిపెట్టిన బాణంలా ఎదుటి దుకాణంవైపు పరుగు తీసింది ఆడపులిలా అరచి మగసింహంలా కలబడింది. ఆక్షణంలో ఆమె ముఖంలో, ఒంటిలో ప్రకటితమైన కోపాన్ని చూసి చూపరులంతా ఆమెనరాలు పుటుక్కున తెగిపోతాయని, కళ్లురెండూ 'ఫటేల్'మని పేలిపోతాయనీ అనుకున్నారు.

కానీ, తెగవలసిన నరాలు తనవి కావని, పేలవలసిన కళ్లు గూడా తనవి కావని అవి తప్పకుండా ఎదుటి కొట్టు మాజీ మొగుడు వెంకటేశువి, వాడి యిప్పటి పెళ్లాం రోశమ్మవే అవుతాయని అరిచింది. కానీ, ఆడపులి అరుపులకి మేకలు, గోవులు జడుస్తాయిగాని సింహాలు, ఖడ్గమృగాలు జడవనట్టు వెంకటేశు వీసమెత్తయినా జడవలేదు. రోశమ్మ కనీసం నములుతున్న కారాకిళ్లీ వుమ్మయినా బయటికి వూయలేదు. బాణంలా దూసుకొచ్చిన చుక్కమ్మని బంతిని తన్నినట్టు తన్నాడు వెంకటేశు. జుత్తు పట్టుకొని ఈడ్చాడు. బండబూతులు బండెడు తిట్టేడు. ఇవన్నీకాక ఆఖర్న "నీ దిక్కున్నోడితో చెప్పుకో—పో" అన్నాడు.

అదిగో ఆ సమయంలో ఆ దృశ్యాన్ని చూసిన జనానికి ఏమనిపించిందంటే ద్రౌపదిని అవమానించిన దుశ్శాసనుణ్ని భీముడు చెండాడినట్టు, వెంకటేశుని రాజయ్య చెండాడుతాడనుకున్నారు. అక్కడ నెత్తుటేళ్లు పారుతాయని భయపడ్డారు — కానీ, వాళ్ల వూహలు తారుమారయ్యాయి.

రాజయ్య చూడ్డమైతే అంతా చూసాడు. కానీ, కళ్లు వుండీ కబోదిలా, బలంవుండీ గూడా పిరికివాడిలా వుండిపోయేడు.

వెంకటేశుతన్నిన తన్నులు, కొట్టిన దెబ్బలు చుక్కమ్మ శరీరాన్నే బాధించాయి — కానీ, ఆ సమయంలో రాజయ్య వహించిన దారుణమైన మౌనం ఆమె మనసుని కత్తిలో కోసింది. అందుకే చెదిరిన జుత్తుతో, కరిగిన బొట్టుతో, చిరిగిన చీరతో, నిప్పులుకక్కే కళ్లతో, వణుకుతున్న శరీరంతో, బుసలుకొట్టే స్వరంతో, ఫెళ్లుమంటున్న ఎండలో సూర్యుడి కెదురుగా నిలబడి సూర్యుడి కంటె ఎర్రగా, వెర్రిగా మండుతూ యిదిగో యిలా అంది.


"రాజయ్య మనిసికాడు. ఆడుత్త నంజి... పాముకి పాలపోసి పెంచినట్టు ఈడికి సారా పోసి పెంచేను. పొణ్ణం పొద్దంటే కోడికూరలు తినిపించేను నా వొళ్లప్పగించేను. ఈడికి ఎట్టేన తిండేగాని అదిగో ఆ వూరకుక్క కెట్టింటే, ఈ ఎంకటేశు గాడు నాకింత అగుమానం చేసినందుకు ఆడి కండ లెక్క లాగీసి, ఆడి పేగులు తెంపి నా మెడలో

దండసును. కానిదు మనిసికాదు కుక్కాకాదు. ఈ ఎంకటేశు గోడు, ఆడికాడ్ద కాణీ కంచానికి, అర్దణా మంచానికి చేరిన ముండ రోశమ్మ కలి) నామీద కత్తిగట్టి నా కొట్టెదుట మరోకొట్టు 'ఓపినింగ్' చేసేరు. ఈవూరి పెజానీకాని కంతా తెలు). ఈవూరి ంగతగోరి దగ్గిర్నించి బారి కోడి వరకు నా కొట్లోని సారా తాగుతారు. ఎంకటరాజా గారి కాణ్ణించి ఒచ్చిన్నసంతులు గోరి, పరకు నా కొట్లో మాంసవే తింటారు. అంచేత క్కడ మరోకొట్టు లెగ్గాడదు. లెగిస్తే నా వొప్పకోను. నాయ్యెకారం అడగడానికెలేను. అన్నేయంగా దెబ్బలు తిన్నాను. నేనే పతివొతనైతే, వేనేగనక సిమ్మాద్రప్పన్న తురాలినైతే, నన్నుకొట్టిన ఎంకటేశుగోడు యాల్టిన్నించి స్సరీగా మూడోరోజు నాటికి ట్టిగల్సిపోవాల, మట్టిగల్సి పోవాల మట్టిగల్సిపోవాల"—అంటూ పళ్లు పటపటలాడిస్తూ, నేలమీదనున్న మట్టితీసి గాల్లో ఎగరేసింది.

జనం వెళ్లిపోయేరు. సూర్యుడు చల్లబడ్డాడు. కాని చుక్కమ్మ చల్లబడలేదు. గబగబ మూడుగా 'సులసారా ఎత్తిన గ్లాసు దించకుండా తాగసి పక్క మీద పడిపోయింది.

ఇప్పుడు చుక్కమ్మ నిద్రపోతోంది గాబట్టి యిప్పుడే ఆమె గతం గురించి గబగబ చెప్పెయ్యాలి. వారూ వీరూ చెప్పిందాన్నికలిపి, ఖచ్చితమైన నిజాన్ని తయారుచేసి, చెప్తున్నానిదంతా.

మోహిని అమృతం పంచడం కోసమే పుట్టినట్టు, చుక్కమ్మ కేవలం సారా అమ్మడం కోసమే పుట్టిందన్నాట్ట ఆ వూరి మున్సబో సారి. అయితే మోహినికి వున్న పక్షపాతబుద్ధి చుక్కమ్మకి లేదు. తన దుకాణానికొచ్చిన వారందరికీ ఒక్కలాగానే సారాకొల్చి యిచ్చింది. తండ్రి అప్పజెప్పిన అణాకాణీ వ్యాపారానికి తన తెలివితేటలు జోడించి పదింతలు పెంచిందట. ఆమె వ్యాపారం మర్రి వృక్షంలా విస్తరించి ఎంతో మంది సారాకూలీలకు వుపాధిని కలిగించింది ఆమెఅందం సామాన్యమయిందేం కాదు. దేవుడి మెప్పుకోసం దేవతలు ప్రత్యేకించి తయారుచేసి ప్రెజెంట్ చేసిన పాలరాతి బొమ్మ—చుక్కమ్మ అని ఆ వూరికొచ్చిన భైటో భజనదాసు భద్రాచలం ఓ సారి సారా తాగుతూ అన్నాట్ట. ఆమె వయసులో ఎల పిటలాడుతున్నపుడు, ఆమెలోని కోర్కెలు బుసలు కొడుతున్నప్పుడు. వయసుకి వలపన్ని, కోర్కెలకు నాగస్వరంవూది మనిషిని మచ్చిక చేసుకుని—తర్వాత 'మొగుడు' స్థానంలోకి ప్రవేశించినవాడు వెంకటేశ్వర్లే! అయితే ఆమెకు పెళ్లయినా, ఆమె దుకాణానికొచ్చిన సారా కష్టమర్సుకి ఆమె అందమైనముఖం. ఎత్తైన గుండెలు మాత్రమే గుర్తుండేవటగాని ఆ గుండెల మీద వేళ్లాడుతున్న తాళిబొట్టు మాత్రం గుర్తుండేది కాదట చుక్కమ్మ సారా అమ్మి అమ్మి చివరకి తనే 'సారా'గా మారిపోయిందట. ఆమెను చూస్తుంటేనే సారా తాగినంత మైకం ఆవరించడం వల్ల, ఆమె కోసం కొంతమంది దీపంచుట్టూ పురుగుల్లా తిరిగేవారట. అయితే దీపం చుట్టూ తిరిగే పురుగులు, చూసేవారికి యిబ్బంది కలిగించినా, దీపాన్ని మాత్రం ఏమీ చెయ్యలేనట్టు. పురుగుల్లాంటిపురుషులు వెంకటేశుకి కోపం తెప్పించినా చుక్కమ్మనేం చేయలేని పోయేవారట. అలా తనకోసం వచ్చినవారు ఎక్కువవటంతో, మొదట్లో గూట్లోక




దీపంలా గుడ్డిగా వెలిగే చుక్కమ్మ వ్యాపారం, క్రమంగా లక్షవాల్టుల విద్యుద్దీపంలా మెరవ సాగిందట. ఆమెగల్లా పెట్టె బరువు పెరిగే సరికి కొంతమంది పోకిరీ మనుషులు చొరవ చేసుకుని పాలకుండని పాములుచుట్టేసినట్టు ఆమెను చుట్టుముట్టేరట.

## తేలుకుట్టిన దొంగలు

అంతట వెంకటేశ్వర్లు వేడెక్కిపోయి పాముల్ని తగిలెయ్యబోయాడు కానీ ఆ పాములు అతనిమీద బుసకొట్టే సరికి అతని మనసు పుటుక్కుమని తిరిగిపోయి

యిలా అన్నాట్ట "చుక్కమ్మా, నీకీ బుద్ధి మంచిది గాదు మొగుడంటూ ఒకణ్ణి నేనుండగా, మరొకల్తో మరోలా నడుసు కోడం నాయంకాదు" అని అన్నప్పటికి ఆమె నన్ను కాదన్నట్టుగా వూరుకుందిట దాంతో మరీ రెచ్చిపోయి "ఛీ త్తి రేకి, సారాతాగిన



అడదాన్నైనా నమ్మొచ్చును గాని సారాగా మారిపోయి, సానిఆట లాడేదాన్ని మాత్రం నమ్మగూడదని'' తిట్టి తిట్టి, ఓ చిక్కటి చీకటివేళ ఆమె ఒంటిమీదున్న నగలన్నీ నిలువుదోపిడీ చేసేసి పరారై పోయాడట.

'మొగుడు పోతే మరో మొగుడు రావొచ్చు గాని, నగలుపోతే మళ్లీ నగలు రావు కదా''ని చుక్కమ్మ నాల్రోజులపాటు 'నగ'లేడ్పులు ఏడ్చిందట ఆమె కళ్లు గండికొట్టిన చెరువుల్లా పుష్కలంగా నీరుకార్చి, ఆ తర్వాత సెలయేటి పాయల్లాగ మెల్లిగా సన్నగా నీరు కార్చడం ప్రారంభించాయి అలా ఏడుస్తున్న రోజుల్లోనే రాజయ్య తారసిల్లాడట.

రాజయ్య వచ్చిందగ్గర్నుంచీ కథ నాకు తెలుసుగాబట్టి 'అట' 'అట'అన్నపదాలు తీసేసి తిన్నగా, యదార్థంగా కథ చెప్పుకొచ్చేస్తాను. రాజయ్య కండలు ఆమె కళ్లకిపూలదండల్లాగ, అతని ముఖం సాయంసంధ్యలో మెరిసే సూర్య బింబంలా ఎర్రగా కన్పించాయి. మొత్తమ్మీద తన రాజ్యభ్రష్టుడయిన రాజుగార్లాకాక, రాజ వర్చస్సుతో పుట్టిన సామాన్యుడిలా కన్పిం చాడు తెల్లారి రేపాక తన వ్యాపారం మాయగాళ్ళతోటి, మందుగాళ్లతోటీ ముడిపడి వుంటుంది గాబట్టి రాజయ్యలాటివాడి రక్షణ తనకవసరమని గ్రహించి రాజయ్యకి తన చూపుల బాణాన్ని వదిలింది చుక్కమ్మ రాముడి బాణానికి చావని జీవుడు వుంటే వుండొచ్చునేమో గాని-చుక్కమ్మ చూపుల బాణానికి లొంగని సరసుడు, పురుషుడు వుండరుగాక వుండరని నిరూపిస్తూ రాజులాటి రాజయ్య ఆమెకు, ఆమె వ్యాపారానికి రక్షక భటుడై పోయాడు.

రాణీగారి మొగుడు రాణీగారి మొగుడే అవుతాడు గాని రాజుమాత్రం అవడన్నట్టు చుక్కమ్మ మొగుడు, వ్యాపారానికి షావుకారవ లేదు సారామోసే కూలీల మీద పెత్తనం చెయ్యడం, స్వయంగా దగ్గరుండి బట్టీ సారా మోయించుకురావడం లాంటి ముఖ్యమైన పనులు మాత్రం చేస్తున్నాడు. ఇలా వ్యాపారం సాగుతుండగా సాగుతుండగా, చుక్కమ్మ దుకాణం ఎదుట ఎప్పుడో పరారై పోయిన వెంకటేశ్వ, రోశమ్మతో కలిసి ప్రత్యక్ష మయ్యాడు పోటీగా మరో సారా దుకాణం పెట్టేడు ఆ తర్వాత కథంతా యీ కథా రంభంలో జరిగిందే.

ముందుచెప్పిన తగువు జరిగి సరిగ్గా మూడంటే మూడే రోజుల తర్వాత ఓ తెల్ల వారుఝామున వూరు వూరంతా గుప్పుమంది. నిద్ర మేల్కొన్న కోళ్లు కుయ్యటమా మాన టమా అని సంశయిస్తున్న సమయంలో ''పూరవతల మామిడితోపులో వెంకటేశుగాడ్ని ఎవరోచంపి పారేసారు''అన్నవార్త వూరి ప్రజ లకి మేల్కొలుపు పాడి, భయంలో ముంచింది. రోశమ్మ గొల్లుమంది.

చుక్కమ్మ మాత్రం గబగబ నిద్రలేచి, స్నానంచేసి, తడియారని చీరతో, అప్పుడే తూర్పు కొండలమీద నించి ఆకాశం మీద కొస్తున్న సూర్యుడి కెదురుగా చేతులు జోడించి నిలబడి ''తండ్రీ, సూర్నారాయణ మూర్తీ నువ్వున్నావు, సిమ్మాద్రప్పన్న తండ్రీ నువ్వూ నా పచ్చాన వున్నావు. నీ బత్తురాలి అనుమానం నీ అనుమానంగా భావించి, శెత్రువుని చీల్చి చెండాతీసినావు'' అంటూ భక్తిగా దణ్ణం పెట్టి తర్వాత కసిగా రోశమ్మ కొట్టుమీద తుపుక్కున వూసింది.


రోశమ్మ మాత్రం రేసుగుర్రంలా పరుగులుతీస్తూ మగపులిని పోగొట్టుకున్న ఆడపులిలాగ చాలాసేపు ఏడ్చి ఏడ్చి చుక్కమ్మని, రాజయ్యని విడి విడిగాను, వుమ్మడిగాను, మొత్తంమీద లక్షాతొంభై వేల తిట్లుతిట్టి ఆఖర్న ''దేవుడు లేడా? ఇంత అన్నేయం జరిగేక అటు దేవుణ్ణి యిటు పోలీసుల్ని నిద్రపోనిస్తానా?'' అంటూ వెర్రిగా అరిచింది

ఆరోజు మార్చి పదవతారీఖు, సోమవారం

* * *

శ్రీహరిపురం పోలీస్ స్టేషన్లో హెడ్డు అచ్చిరాజుకి గుండెల్లో రాయిపడింది. కానిస్టేబులు బుచ్చిరాజు గుండె తాత్కాలికంగా ఆగిపోయింది. యస్సై అప్పారావు కాటు వెయ్యడానికి ఎవరూ దొరకని తాచుపాములా బుసలు కొడుతున్నాడు. వాళ్ల కస్టడీ నించి ఓసారా కూలి చిత్రంగా తప్పించుకుపోయాడు. అదీ వారి భయాలకి కారణం.

సోమవారంనాడు తెల్లవారుఝాము నాలు గయిదు గంటలప్పుడు మిరియాలపాడు అనే గ్రామంనించి బండిమీద డజను సారా ట్యూబులు వేసుకొస్తున్న ఒకానొక సారా కూలిని వీరంతా కలిసి పట్టుకున్నారు. వాడి మీద ఛార్జిషీటు తయారుచేసారు సబ్మిట్ చేసారు. తీరావాణ్ణి కోర్టుకి తీసికెళ్లాలను కుంటుండగా సారా కూలీ వీళ్ల కన్ను గప్పి పారిపోయాడు పై అధికారుల దృష్టిలో యిప్పటికే తను అసమర్థుడిగా చూడబడు తున్నందుకు, ఇపుడు మళ్లా యిలా జరిగినం దుకు యస్సైగారు -- చెడ్డ చిరాకుపడి పోతున్నాడు. తన అండర్లోవున్న అచ్చి రాజుని, బుచ్చిరాజుని తిట్టగలిగినన్ని తిట్లూ తెలుగులోను, ఇంగ్లీషులోను తిట్టి తిట్టి — ఆఖర్న ''మీరిద్దరూ పోలీసు పనికేగాదు, పాకీ పనిగ్గూడ పనికిరారు మీ చేతికి దొంగలు, సారా కూలీలు దొరకనే దొరకరు ఏదో నా ప్రతిభవల్ల యీ ఒక్కడూ దొరికితే వాణ్నిగూడా వదిలేసారు. సారాతోపాటు మనిషి గూడా దొరికినట్టు రిపోర్టు రాసి పంపించాం. ఇప్పుడాడిస్థానంలో ఎవణ్ణి నిలబెడతాం?



అసలే మేస్త్రీటు తల్లికి మొగుడు రకం. ఆడేసే ప్రశ్నలకి జవాబులు చెప్పలేక చిన్నప్పుడు మాయమ్మ పట్టిన కాకరాకు పసర బయట కొస్తున్నాది. ఇప్పుడు మీ రిద్దరూ ఏం చేస్తారంటే—ఎంటనే ఎల్లి, ఈ చుట్టుపట్ల మనకి తెల్సిన పాత కేడీగాణ్ణో, మనో ముట్టరికం వున్న ఏ సారాకూలీగాణ్ణో ఏదో పిల్లిమాయ చేసి లీసుకురండి. ఈ సారికి ఆడిని నిలబెట్టి ఏదో బొమ్మాట ఆడిద్దాం" అంటూ వారిని వెంట తరిమాడు.

అలాంటి అవసరాలు కలగాలేగాని, కలిగితే ఏం చెయ్యాలో అచ్చిరాజుకి, బుచ్చిరాజుకి ఒకరు చెప్పక్కర్లేదు. అచ్చిరాజు పుట్టినప్పుడు 'కేర్ కేర్ కేర్' మని ఏడవలేదట 'కేడీ కేడీ కేడీ' అని ఏడిస్తే వీడు ఎప్పటికైనా దొంగైనా అవుతాడు లేదా పోలీసైనా అవుతాడని అతని తండ్రి గ్రహించినవాడై, దొంగల్ని పట్టే పోలీసు డిపార్టుమెంటులో జాయిన్ చేయించాడని వినికిడి. వారిద్దరు తిన్నగా రాజయ్య దగ్గరకొచ్చి అడిగారు.

పూటకి గడవని రోజుల్లోనైతే రాజయ్యకి పోలీసులంటే కొంచెం భయం వుండేది గాని, రాజయ్య పరిస్థితి చుక్కమ్మవల్ల మారిం దగ్గర్నించి భయంకాస్త స్నేహంగా మారి పోయింది. పోలీసు అచ్చిరాజు గూడా స్నేహ పూర్వంగా ఇలా అన్నాడు. "ఒరే రాజియ్యా, కష్టాలెవరికైనా వస్తాయి హరిశ్చందుడు ల్లాటోడికి ఇస్వామిత్రుడి మూలకంగా కష్టా లొచ్చి అరణ్యాలంట ఎల్లిపోయాడు. కాకి బట్టల్ని ఏసుకుని కేటుగాళ్లలో రాచుకుతిరిగే పోలీసోళ్లం మేవనగా ఎంత? ఈ విషయంలో నువ్వే సాయపడాలి. మునుపయితే నిన్ను దబాయించి లాక్కుపోయావోళ్లం. కానీ, తొండ ముదిరి వూసరవల్లి అయినట్టు నువ్విప్పుడు సారాకూలీనించి షావుకారమ్మమొగుడై పోయేవు. అంచేతే విన్నిప్పుడు 'రిక్వెస్టు' చేస్తున్నాం. మా పీకలమీద కూకున్న ఈ మంగలికత్తిని తప్పించి పున్నెం కట్టుకోరాదు బాబ్బాబూ"— అంటూ దీనంగా ప్రార్థించాక రాజయ్య అసహ్యంగా ఆవులించి అభయం యివ్వడానికి సిద్ధమైన వాళ్లాగా పోజుపెట్టి "ఎప్పుడు దొరికాడాడు?" అన్నాడు.

"సోమవారం నాడు తెల్లారుగంట్ల నాలుగైదు గంటలప్పుడు"

"ఎక్కడ?"

"మిరియాలపాడు గ్రామందగ్గర"

# తేలుకుట్టిన దొంగలు

"అదిక్కడ కెంత దూరం?"

"పది మైళ్లు"

"అయితే ఆ రోజున ఆ టయింలో నన్ను అక్కడ సారాతో పట్టుకున్నట్టు కేసు ఎడతారన్నమాట"

"అవున్నా అవున్నా—కాదనకరా కాదనకరా"

రాజయ్య ఒక్క నిమిషం ఆలోచించి — మరునిమిషంలో "సరే, మీ యిష్టం" అన్నాడు

* * *

కోర్టులో కేసు జరిగింది. ఫలాన రోజున ఫలానాచోట, ఫలానింత సారాతో దొరికిపోయి

## గ్రంథావిష్కరణోత్సవం

పత్రికలు పంచలేదు
విందులు జరగలేదు
భట్రాజులు పొగడలేదు
చప్పట్లు కురవలేదు
దండలతో మెడ నిండలేదు
కెమెరా క్లిక్కు మనలేదు
విలేఖరులు గుమిగూడలేదు
ఆటోగ్రాఫులు అడగలేదు
కలలు కంటున్న కవిగారు
ముద్రాపకుడు అందించిన
ప్రెస్ బిల్లు చూసీ చూడగానే
ముఖంతిరిగి పడిపోవడంతో
సభ సమాప్తమైంది!

— ఏ. సూర్యప్రకాశ్

నట్టు రాజయ్య కోర్టులో ఒప్పేసుకున్నాడు. జడ్జీగారు జుల్మానా వేశారు. చుక్కమ్మ కట్టేసింది.

"మీ పుజ్జోగాలకి వుప్పుగాలి తగిలీ కుండా వుండటానికి మా చేతి చమురు ఒదిలి పోనాది. ఏటి చేస్తాం? మా మీద పోలీసులు మారటి'తల్లి ప్రేమ చూపించినా మాకు మాత్రం అలాంటిదేం లేదు జవానుబాబూ"— అంది చుక్కమ్మ కేసు అయిపోయింతర్వాత.

* * *

శ్రీహరిపురంలో జరిగిన వెంకటేశు హత్య కేసు విచారణకొచ్చింది. రోశమ్మ యీ విషయంలో చాలాగట్టిపట్టే పట్టింది. "చుక్కమ్మ రాజయ్య లిద్దరూ కుమ్మక్కయి యీ కూనీ చేసారు"ని ఆమె వాదన. రాజయ్యని ముఖ్య అనుమానితుడిగా తీసుకున్నారు రాజయ్య కోర్టులో చెప్పవలసిన నాలుగు ముక్కలు తడుముకోకుండా చెప్పాడు ఆ మాటల సారాంశమేమిటంటే "ఫలానా రోజున, ఫలానా చోట జరిగిన కూనీ నేనే చేసానని ఆరోపించేరు. కానైతే, అదేరోజున అదే సమయంలో నేను మిరియాలపాడు గ్రామం దగ్గర సారా తీసుకొస్తూ, పోలీసులకి దొరికిపోయేను. అప్పట్నించి కేసు అయిందాకా పోలీసుల కస్టడీలోనే వుండి, కింది కోర్టులో జురిమానా రశీదును కట్టుకుని విడుదలయ్యాను కోర్టు వారు నేను కట్టిన జరిమానా రశీదును చిత్తగించొచ్చు నేను దొంగసారాతో ఆ రోజున మిరియాలపాడు గ్రామందగ్గర దొరికానే తప్ప ఆ సమయంలో శ్రీహరిపురంలో నేను వెంకటేశుని హత్య చేయలేదు అసలు నేనప్పుడు శ్రీహరిపురంలో లేనేలేను"

అతను చెప్పిన స్టేట్‌మెంటుకు హెడ్డు అచ్చిరాజు, కానిస్టేబులు బుచ్చిరాజు యస్సై అప్పారావు లిచ్చిన సాక్ష్యాలు బలమిచ్చాయి

రాజయ్య మీద వున్న కేసు కొట్టివేయ బడింది.

రోశమ్మ ఘొల్లుమంది. ఆ వార్త విన్నాక చుక్కమ్మ దేవుడికి దణ్ణం పెట్టింది

సబిన్స్పెక్టరు అప్పారావు ఐసుకొట్లో పెట్టిన మనిషిలా గడ్డ కట్టుకుపోయాడు

బుచ్చిరాజు, అచ్చిరాజులు దెయ్యం పట్టిన మనుషుల్లా వెర్రిచూపులు చూసారు.

రాజయ్య చెప్పిందంతా అబద్ధమని వీరందరికీ తెలుసు కానీ, ఆ విషయం ఎవరూ బయటికి చెప్పలేకపోయారు— తేలుకుట్టిన దొంగల్లాగ!

ఆ రాత్రి

"గుళ్లో దేవుడులేడు, కోర్టులంట న్యాయంలేదు లేదు, అసలీ లోకంలో ధర్మం, న్యాయం లేవు లేవు లేవు" అంటూ రోశమ్మ పిచ్చెక్కినట్టు అరుస్తుంటే —

"మగోడివంటే నువ్వే! లచ్చ తిట్లు తిట్టి నోరు పాడుచేసుకునీ బదులు, ఒక్క పోటుపొడిచి నా శత్రువుని తుడిచి పారేసినావు— మగోడివంటే నువ్వే" అంది చుక్కమ్మ నర్తనశాలలో కీచకుణ్ణి వధించిన భీముణ్ణి చూచిన ద్రౌపదిలా రాజయ్యవైపు చూస్తూ.

అచ్చిరాజు, బుచ్చిరాజు, యస్సై అప్పారావులు మాత్రం తేలుకుట్టిన దొంగల్లాగ నోరువిప్పి నిజం చెప్పలేక పోతున్నారు.